## నేడు నార్సింగికి దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి



చేగుంట, ఏప్రిల్ 17: నార్సింగి మండలంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ చేగుంట మండల అధ్యక్షుడు మైలరాం బాబు గురువారం తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రా రంభించనున్నట్లు పేర్కొన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, నర్సంపల్లిలో జరిగే పెద్దమ్మ కల్యాణ మహోత్సవంలో దుబ్బాక ఎమెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నుట్లు తెలిపారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఐసీడీఎస్ అధికారులు

శివ్వంపేట, ఏప్రిల్ 17: మండలంలోని ఓ తండాకు చెందిన గిరిజన మైనర్ బాలిక (15)కు వివాహం చేసేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న ఐసీడీఎస్ సీడీపీవో హేమభార్గవి, సూపర్‌వైజర్ సంతోష తండాకు వెళ్లి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. బాల్య వివాహాలతో జరిగే అనార్థాలు వివరించారు.

## 24న తైబజార్ వేలం

రామాయంపేట, ఏప్రిల్ 17: ఈనెల 24న మున్సిపల్‌లో తైబజార్ వేలం వేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ దేవేందర్ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 24న మధ్యాహ్నం 12గంటలకు ఈ వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ధరావత్తును చెల్లించాలన్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి

రామాయంపేట, ఏప్రిల్ 17: పట్టణంలో మే 3, 4 తేదీల్లో జరిగే సీఐటీయూ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా బీడీ కార్మిక సంఘం అధ్యక్షురాలు మంజుల, కార్యదర్శి బాలమణి పేర్కొన్నారు. గురువారం రామాయంపేటలో మండల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లాలోని సీఐటీయూ నాయకులు, ఆశవర్కర్లు, ఆయాలు, పారిశుధ్య కార్మికులుమే 3, 4 తేదీల్లో జిల్లా మహాసభకు రావాలన్నారు. అనంతరం బీడీ కార్మిక సంఘం పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బాలమణి, కోశాధికారిగా పుష్ప, ఉపాధ్యక్షురాలిగా సౌందర్య, లక్ష్మి, మం జుల, నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## బడుల్లో మౌలిక వసతులపై పర్యవేక్షణ

రామాయంపేట, ఏప్రిల్ 17: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ గంగయ్య పేర్కొన్నారు. గురువారం మండలం కోనాపూర్ జడ్పీహెచ్ఎస్‌లో రికార్డులు, మౌలిక వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. గతంలో యునైటెడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ఫర్ ఎడ్యుకేషన్ విధానంలో సమర్పించిన నివేదికను పరిశీలించారు. టాయిలెట్లు, పాఠశాల గదులు, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, విద్యార్థుల సంఖ్య తదితర రికార్డులు పరిశీలించారు.

## డయాలసిస్ సేవలకు ప్రత్యేక గుర్తింపు

దుబ్బాక, ఏప్రిల్ 17: దుబ్బాక వంద పడకల దవాఖానలో డయాలసిస్ సేవలకు ప్రత్యేక గుర్తింపు దక్కింది. రెండేండ్లలో దవాఖానలో 8,200 డయాలసిస్ కేసులు నమోదయ్యాయి. ఇందుకు అపెక్స్ కిడ్నీ కేర్ ప్రైవేటు లిమిటెడ్ ముంబై ప్రతినిధులు దుబ్బాక ప్రభుత్వ దవాఖానలో డయాలసిస్ సేవలకు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ అవార్డు అందజేశారు. రాష్ట్రంలో అత్యధిక డయాలసిస్ సేవలు అందించినందుకు దుబ్బాక ప్రభుత్వ దవాఖానకు అవార్డు దక్కింది. ఈ సందర్భంగా గురువారం సూపరింటెండెంట్ హేమరాజ్, ఇన్‌చార్జి శేఖర్, వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ బోధన దోహదం

మిరుదొడ్డి, ఏప్రిల్ 17: విద్యలో వెనుకబడిన విద్యార్థులకు ఎఫ్ఎన్ఎల్ విద్యాబోధన ఎంతో దోహదం చేస్తుందని జిల్లా వి ద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం మిరుదొడ్డి మండలం కొండాపూర్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు చేస్తున్న ఎఫ్ఎన్ఎల్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుంచి కంప్యూట్ పరిజ్ఞానం పెంపొందించాలన్నారు. ఆయన వెంట ఎంఈవో ప్రవీణ్‌బాబు, ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, బాలకిషన్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## కూలీల డబ్బులు విడుదల చేయాలి

కొమురవెల్లి, ఏప్రిల్ 17: మూడు నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ కూలీల డబ్బులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాడూరి రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పోసాన్‌పల్లిలో ఉపాధి హామీ పనులు చేపడుతున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. కూలీలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పనులు చేపడుతున్న ప్రదేశంలో ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించాలన్నారు.

# పెండింగ్ బోనస్ రూ. 7 కోట్లు వెంటనే చెల్లించాలి

- కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం పెండింగ్ లేకుండా చూడాలి
- జిల్లాకు మరిన్ని రైస్‌మిల్లులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి
- శివ్వంపేట మండలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



చెన్నాపూర్‌లో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి



భిక్షపతిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు

శివ్వంపేట, ఏప్రిల్ 17: జిల్లాకు గత సీజన్‌కు సంబంధించిన రూ.7కోట్ల పెండింగ్ బోనస్ బిల్లులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెల్లించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు. గురువారం శివ్వంపేట మండలంలోని చెన్నాపూర్, చిన్నగొట్టిముక్ల, తిమ్మాపూర్, గుండ్లపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలాలు ఎండిపోయి, రైతులు పుట్టెడు దుఖంలో ఉన్నారని, కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ఎలాంటి ట్రాన్స్‌పోర్ట్ ఇబ్బందులు కలుగకుండా అధికారులు చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాల ధాన్యం వద్ద పెండింగ్ లేకుండా లోడింగ్, అన్‌లోడింగ్ త్వరగా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సంచులు, సుతీళ్లు, మిషన్లు అందుబాటులో ఉంచాలని, వర్షాలకు ఇబ్బందులు ఎదురుకోకుండా రైతులను అప్రమత్తం చేయాలన్నారు. ఏ గ్రేడ్ రకానికి రూ. 2320, సన్న వడ్లకు బోనస్ రూ. 500 మొత్తం కలిపి రూ. 2820 నగదును పెండింగ్‌లో ఉంచకుండా వెంటవెంటనే రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. జిల్లాకు కేవలం 27 రైస్‌మిల్లులు మాత్రమే అనుమతులు ఇచ్చారని, మరిన్ని రైస్‌మిల్లులు పెంచాలన్నారు.

### బీఆర్ఎస్ నాయకుడిని పర్మార్శించిన ఎమ్మెల్యే

శివ్వంపేట, ఏప్రిల్ 17: దొంతి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి బుద్ధుల భిక్షపతి తండ్రి మృతి చెందడంతో గురువారం ఎమ్మెల్యే సునీతారెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలసి ఇంటికి వెళ్లి పరామర్శించారు. భిక్షపతికి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్, నాయకులు సింగాయపల్లి గోపి, యాదాగౌడ్, మహిపాల్‌రెడ్డి, రైతు రక్షణ సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు మైసయ్య యాదవ్, తెలంగాణ రైతు రక్షణ జిల్లా ముఖ్య సలహాదారులు చంద్రశేఖర్, బోళ్ల భిక్షపతి, ప్రభాకర్‌రెడ్డి, బోళ్ల ఆంజనేయులు, ఎంపీడీవో నాగేశ్వర్‌గుప్తా, డిప్యూటీ తహసీల్దార్ షఫియోద్దిన్, ఐకేపీ ఏపీఎం వెంకటేశ్వర్లు, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్, మాజీ ఉపసర్పంచ్ సత్యనారాయణ, హరిప్రసాద్, రాహుల్, కైఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భూవివాదాల పరిష్కారానికి భూ భారతి దోహదం



తూప్రాన్ లో భూభారతిపై నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్



కూచారం కస్తూర్బా గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్

- విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి
- భూభారతి చట్టంపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- కలెక్టర్ రాహుల్ రాజ్

తూప్రాన్/మనోహరాబాద్, ఏప్రిల్ 17: భూవివాదాల పరిష్కారానికి భూ భారతి దోహదం చేస్తుందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం మనోహరాబాద్ రైతు వేదిక, అనంతరం తూప్రాన్‌లోని లింగారెడ్డి గార్డెన్స్‌లో భూ భారతి–2025 చట్టంపై నిర్వహించిన రెవెన్యూ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంపై, అందులోని అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రైతులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఆర్వోఆర్ చట్టాన్ని తెచ్చిందన్నారు. కూచారం కస్తూర్బా బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. అక్కడ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఈ సందర్భంగా వేతనాలు పెంచాలంటూ వంట కార్మికులు కలెక్టర్‌కు విన్నవించారు. తూప్రాన్‌లోని లింగారెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంపై ప్రతిఒక్కరూ సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రజావాణిలో దాదాపు 70 నుంచి 80 శాతం సమస్యలు భూములకు సంబంధించినవే వస్తున్నాయన్నారు. కొత్త చట్టం ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్గిందన్నారు. తూప్రాన్ ఆర్డీవో జయ చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషికి ఆధార్ కార్డులా భూధార్ కార్డ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ధరణిలో అప్పీలు చేయడానికి అవకాశం లేని, సివిల్ కోర్టు ద్వారా మాత్రమే పరిష్కారమయ్యే సమస్యల పరిష్కారాన్ని నూతన చట్టం ద్వారా ఆర్డీవో, కలెక్టర్ ద్వారా, లేదా ట్రిబునల్ ద్వారా పరిష్కరించడానికి అవకాశం కల్పించినట్లు తెలిపారు. చట్ట రూపకల్పనలో కలెక్టర్ సూచనలు సలహాలు సీసీఎల్ఏ ఉన్నతాధికారులు స్వీకరించడం గొప్ప విషయమన్నారు. జడ్పీ సీఈవో ఎల్లయ్య, పీఆర్ ఈఈ నర్సింలు, మనోహరాబాద్ తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో కృష్ణమూర్తి, తూప్రాన్ తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో శేషాద్రి, మండల వ్యవసాయాధికారి గంగమల్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



మాసాయిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ జ్ఞానజ్యోతి



చిన్నశంకరంపేట: రుద్రారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ మన్నన్

చిన్నశంకరంపేట, ఏప్రిల్ 17: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ మన్నన్ సూచించారు. గురువారం మండలంలోని రుద్రారంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణ్, మాజీ ఎంపీటీసీ శివకుమార్, ఐకేపీ ఏపీఎం లక్ష్మీనారాయణ, కార్యదర్శి అనురాధ, సీసీ రాజు పాల్గొన్నారు.

### వెల్దుర్తిలో..

వెల్దుర్తి, ఏప్రిల్ 17: రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించాలని మాసాయిపేట తహసీల్దార్ జ్ఞానజ్యోతి, వెల్దుర్తి పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి రైతులకు సూచించారు. మాసాయిపేట, వెల్దుర్తి మండలాల్లోని శెట్‌పల్లి, బండపోసాన్‌పల్లి, చర్లపల్లిలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. పీఏసీఎస్ సీఈవో సిద్ధయ్య ఉన్నారు.

## కంటి వైద్య శిబిరం విజయవంతం



కంటి ఉచిత వైద్య శిబిరంలో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

చేగుంట, ఏప్రిల్ 17: చేగుంట విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి ఉచిత వైద్య శిబిరం విజయవంతమైందని అ సంఘం మండల అధ్యక్షుడు కరణం నర్సింహులు తెలిపారు. డాక్టర్ అగర్వాల్స్ కంటి దవాఖాన హైదరాబాద్ ఆధ్వర్యంలో చేగుంటలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు. శిబిరంలో డాక్టర్లు పాయి, శ్రీప్రణిత, సుప్రియ, నాగరాజు పాల్గొన్నారు. సూర్యప్రకాశ్, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పరంజ్యోతి, పుట్ట మహేశ్ పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాలు చోరీ



రామాయంపేట, ఏప్రిల్ 17: ఇంటి తాళాలు పగులగొట్టి దుండగులు చోరీకి పాల్పడ్డ ఘటన రామాయంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీసీ కాలనీలో జరిగింది. ఎస్సై బాలరాజు కథనం ప్రకారం.. కాలనీకి చెందిన మాసాయిపేట దయానంద్ తన భార్య అనారోగ్యానికి గురికావడంతో ఇంటికి తాళం వేసి బుధవారం దవాఖానకు వెళ్లాడు. ఇది గమనించిన కొందరు ఇంటి తాళాలు పగులగొట్టి బీరువాలోని సుమారు రూ.70వేల విలువైన బంగారు ఆభరణాలను చోరీ చేశారు. గురువారం ఇంటికి వచ్చే సరికి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. దీంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనా స్థలానికి వెళ్లి పంచనామా చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఫుట్‌పాత్‌పై దుకాణాలు పెడితే చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మహిపాల్

నర్సాపూర్, ఏప్రిల్ 17: ఫుట్‌పాత్, రోడ్లపైన దుకాణాలు పెడితే చర్యలు తప్పవని ఆర్డీవో మహిపాల్ హెచ్చరించారు. గురువారం నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో సంబంధిత అధికారులతో రోడ్డు భద్రతా చర్యలు, ట్రాఫిక్ సంబంధిత సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ రోడ్లపై, ఫుట్‌పాత్‌పై దుకాణాలు, ఇతర సామగ్రి పెట్టడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. పండ్ల దుకాణాలు, గప్‌చుప్ బండ్లు, కూరగాయల దుకాణాలు, మిర్చి బండ్లు, హోర్డింగ్ బోర్డులు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, సోడా బండ్లు తదితరవి పెట్టరాదని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుని, జరిమానా విధిస్తామని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ రామకృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్, సీఐ జాన్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి: సీఐటీయూ



సదస్సులో మాట్లాడుతున్న రమేశ్

మెదక్ మున్సిపాలిటీ, ఏప్రిల్ 17: నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, మే 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో జిల్లా సదస్సు నిర్వహించారు. రమేశ్ మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో జిల్లాలోని ఆల్ ట్రేడ్ యూనియన్స్, జిల్లా కార్మిక వర్గం సమ్మెకు సన్నద్ధం కావాలన్నారు. సమావేశంలో నాయకులు మల్లేశం, నర్సమ్మ, సంతోష్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నందం, వడ్లూరి శ్రీనివాస్‌గౌడ్, కార్మికులు, ఆల్ ట్రేడ్ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోయవద్దు



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

పాపన్నపేట, ఏప్రిల్ 17: మండలంలోని రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదాల కు కారణమైతే చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. గురువారం మిన్‌పూర్, యూసుఫ్‌పేట శివార్ల వద్ద ధాన్యం ఆరబోసిన రైతులకు అవగాహన కల్పించారు. రాత్రి వేళ ధాన్యం కుప్పలపై నల్లని టార్పాలిన్ కప్పి ఉంచడంతో వాహనదారులకు కనిపించక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందన్నా రు. వేరే చోట ధాన్యం ఆరబోసుకోవాలని సూచించారు.

## విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

అక్కన్నపేట, ఏప్రిల్ 17: మండలంలోని పంతుల్‌తండాకు చెందిన బానోతు ఫకాలియా ఇల్లు గురువారం షార్ట్‌సర్క్యూట్‌తో దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... ఉదయం ఇంటికి తాళం వేసి వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్లామన్నారు. తిరిగి ఇంటి వచ్చిన తర్వాత ఒక్కసారిగా ఇంట్లోని ఫ్రిజ్ వద్ద మంటలు చెలరేగాయని, భయంతో బయటకు వెళ్లగా ఇల్లంతా మంటలు వ్యాపించాయన్నారు. మహిళా సంఘం నుంచి ఇటీవల తెచ్చుకున్న లోన్ డబ్బులు ఇంట్లో ఉంచుకున్నానన్నారు. రూ.లక్ష నగదుతో పాటు విలువైన వస్తువులు కాలి బూడిదయ్యాయని బాధితుడు విలపించాడు. ఈ ప్రమాదంలో సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తినష్టం జరిగిందన్నారు. ఘటనా స్థలాన్ని ఆర్ఐ యాదగిరి పరిశీలించి, పంచనామా నిర్వహించారు.

# చలో వరంగల్‌కు పెద్దఎత్తున తరలాలి

### గోమారంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే సునీతారెడ్డి



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సునీతారెడ్డి

శివ్వంపేట, ఏప్రిల్ 17 : 27న నిర్వహించే చలో వరంగల్ సభకు శివ్వంపేట మండలం నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని గోమారం గ్రామంలోని ఆమె నివాసంలో చలో వరంగల్ వాల్‌పోస్టర్‌ను మండల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. మండలం నుంచి వేల సంఖ్యలో తరలివెళ్లి కేసీఆర్ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణాగౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యుడు మన్సూర్, సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, యాదాగౌడ్, సిలువేరు ఆంజనేయులు, కుంట లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## బోరు గుంతతో పొంచి ఉన్న ప్రమాదం



ప్రధాన రహదారి పక్కనే ప్రమాదకరంగా మారిన బోరు గుంత

నర్సాపూర్, ఏప్రిల్ 17: శివంపేట్ మండలం పిల్లుట్ల శివారులో బోరు గుంత ప్రమాదకరంగా ఉన్నది. పిల్లుట్ల నుంచి శివంపేట్ వెళ్లే మార్గంలో రహదారి పక్కనే ఆనుకుని బోరు వేశారు. నీరు పడకపోవడంతో బోర్‌వెల్ యజమాని, బోరు వేయించుకున్న వ్యక్తి కేసింగ్ తీసుకుని గుంతను పూడ్చకుండానే వెళ్లిపోయారు. ఈ మార్గంలో వందల సంఖ్యలో ప్రజలు ప్రయాణిస్తుంటారు. రోడ్డుకు ఆనుకుని ఉండడంతో చిన్నారులు అటు వైపు వెళ్లి అందులో పడి, ఏదైనా జరిగితే బాధ్యులెవరని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరు గుంతను పూడ్చేయాలని కోరుతున్నారు.

## గురువులు చూపిన మార్గంలో పయనించాలి



పెద్దశంకరంపేట, ఏప్రిల్ 17: గురువులు నేర్పిన బాటలో విద్యార్థులు పయనించాలని దుద్యాల ఆశ్రమ పీఠాధిపతి అంబికా శివ యోగి మహరాజ్ అన్నారు. గురువారం స్థానిక జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం కంది రాజేశ్వర్ పదవీ విరమణ సన్మాన సభకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశం, ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు సత్యకుమార్, రామచంద్రాచారి, శ్రీనివాస మారుతి, కేవీ రవీందర్ తదితరులున్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి




కౌడిపల్లి, ఏప్రిల్ 17: పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పని సరిగా వేయించాలని జిల్లా వెటర్నరీ ఇన్‌చార్జి వెంకటయ్య తెలిపారు. గురువారం మండలంలోని దేవులపల్లిలో మండల పశువైద్య అధికారి పర్వీన్ ఫాతిమా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేశారు. జేవీవో సుదర్శన్ పాని, చెన్నయ్య, ఉన్నారు.

## బాధిత కుటుంబానికి కంఠారెడ్డి ఆర్థిక సాయం



నిజాంపేట, ఏప్రిల్17: చల్మెడకు చెందిన నవీన్ (19) రెండు నెలల క్రితం బైక్‌పై వెళ్తుండగా రోడ్డు ప్రమాదం జరిగి, వెన్నుముకకు గాయమైంది. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని పలు దవాఖానలకు తరలించారు. దాదాపు రూ.15 లక్షలకుపైగా ఖర్చు అయినా నవీన్ ఏమాత్రం కొలుకోలేదు. 15 రోజుల క్రితం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి గురువారం మాజీ ఎంపీటీసీ బాల్‌రెడ్డి ద్వారా బాధిత కుటుంబానికి రూ.10 వేలు అందజేశారు. మాజీ ఎంపీటీసీ కిష్టాగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షుడు బాబు, నాయకులు మహేశ్, సత్తయ్య, కృష్ణ, తిరుమలయ్య, భాస్కర్, స్వామి, రమేశ్, నరేశ్, పర్వయ్య, యాదగిరి, రాజు తదితరులు ఉన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం



ఉచితంగా మందులు అందజేస్తున్న ఎంపీడీవో రాజిరెడ్డి, మల్లారెడ్డి దవాఖాన సిబ్బంది

నిజాంపేట, ఏప్రిల్ 17: వెంకటాపూర్(కె)లో అసైన్డ్ భూ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందు అధ్వర్యంలో మల్లారెడ్డి దవాఖాన సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. దాదాపు 200 మంది గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మల్లారెడ్డి దవాఖాన డాక్టర్స్ పుజీత, మనీష, దుర్గా, స్తుతి,హరి, మార్కెటింగ్ మేనేజర్ ఎండీ మహమ్మద్, హరికృష్ణ, ప్రశాంత్, కల్వకుంట పీఏసీఎస్ డైరెక్టర్లు మధుసూధన్‌రెడ్డి, మహిపాల్, నాయకులు రాజేందర్, స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ కైలాశ్, నర్సింహులు, పోచయ్య తదితరులు ఉన్నారు.